మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# ఓటర్ గుర్తింపు వేగవంతం చేయాలి

- పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలి
- మీసేవ సెంటర్‌ను నిత్యం తనిఖీ చేయాలి
- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 2 ప్రభాతవార్త:** ఓటర్ కార్డు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని పెండింగ్లో ఉన్న ప్రజా ఫిర్యాదులను వెంటనే క్లియర్ చేయాలని మహబూబ్ నగర్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డిఓ నవీన్‌తో పాటు కలిసి అన్ని మండలాల తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని మండల కేంద్రాల్లోని మీసేవ సెంటర్లను రెగ్యులర్‌గా పరిశీలించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధిక మొత్తములో డబ్బులు తీసుకోకుండా అన్ని మండలాల వారి నియంత్రణలో మీసేవ సెంటర్ల నిర్వాహకులను ఉంచుకోవాలని ఆదేశించారు. నిత్యం సెంటర్లను పరిశీలించాలన్నారు. సిఎం, కలెక్టరు ప్రజావాణి పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలని అలాగే 22ఎ లో ఫాం1, ఫాం 2 మళ్లీ ఒకసారి పరిశీలించాలని, భూ భారతి ధరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని, ఎన్నికల ఓటరు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.



కలెక్టర్ విజయేంద్ర బోయి సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఉద్యోగులు

# మహబూబ్‌నగర్ జిల్లాను నెంబర్ వన్‌గా నిలపాలి

- అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు చేర్చాలి
- ప్రతి ఒక్క అధికారి సమర్థంగా పని చేయాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి సూచన
- కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 2 ప్రభాతవార్త:** 2026 సంవత్సరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లాఅధికారులు కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఏఓ సువర్ణ రాజ్ కలెక్టరేట్ పర్యవేక్షకులు, నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తహశీల్దార్లు, టీఎన్జీవోస్‌నాయకులు కలెక్టరేట్ రెవెన్యూ ఎంప్లాయిస్ -మిగతా4లో..



ఉదండాపూర్ రిజర్వాయర్‌ను అధికారులతో కలిసి సందర్శిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం

# లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించాలి


- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం
- ఉదండాపూర్ రిజర్వాయర్ సందర్శన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 2 ప్రభాతవార్త :** నిర్వాసితులకు వెంటనే ప్లాట్లను కేటాయించాలని మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్‌నాయక్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్వాసితులు అయినటువంటి ఉదండాపూర్, వల్లూరు గ్రామప్రజలకు అందించేటటువంటి ప్లాట్లను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరగా లబ్ధిదారులకు పాట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించారు. స్థానికులు సహకరించాలని కోరడం త్వరగా పాట్లని లబ్ధిదారులకు అందించాలని అధికారులని ఆదేశించారు.

# మంత్రి ఇలాకాలోనే ఉపాధ్యాయుల కొరత

**ఫిజిక్స్ టీచర్ లేక మైనారిటీ, బీసీ విద్యార్థుల చదువుకు తీవ్ర అంతరాయం**

3



# ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష

**టిజిసెట్ 2026 ను ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

**గద్వాల జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 2026.27 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు వివిధ గురుకుల విద్యాలయాలలో ప్రవేశాకై ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష - టి జి సెట్ 2026 ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సంతోష్ తెలిపారు.ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభ తేదీ: 11.12.2025 నుండి దరఖాస్తుల చివరి తేదీ: 21.01.2026 వరకు ప్రవేశ పరీక్ష తేదీ: 22.02.2026 ఉ.11.00 గం. నుండి మ.1.00 గం. వరకు ఉంటుందని,దరఖాస్తు ఫీజు: రూ.100/ అని తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష ద్వారా కింది సంస్థల పరిధిలోని గురుకుల పాఠశాలలలో ప్రవేశాలు కల్పించబడతాయనీ,టి జి ఎస్ డబ్ల్యూ, ఆర్, ఈ, ఐ, ఎస్, టీ,జీ,టీ,డబ్ల్యూ, ఆర్, ఈ, ఐ, ఎస్,ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ. ఎస్, టి. జి.ఆర్.ఈ.ఐ.ఎస్.అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రతిరోజు 15 గంటలు కష్టపడాలి

- ప్రతిరోజు వార్తాపత్రికలు చదవాలి
- సిఎస్‌బి అకాడమీ డైరెక్టర్ , ఐఏఎస్ బాలలత మల్లవరపు
- సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి: విసి శ్రీనివాస్
- పాలమూరు విశ్వవిద్యాలయంలో సావిత్రిబాయి జయంతి




మాట్లాడుతున్న విసి శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, జనవరి 2 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలో 70 విద్యార్థినిలు ఎక్కువగా చదువుకుంటున్నదుకు చాలా సంతోషమని డైరెక్టర్ సిఎస్‌బి, ఐఏఎస్ అకాడమీ హైదరాబాద్ బాలలత మల్లవరపు అన్నారు. ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు వారి యొక్క కలలను సహకారం చేసుకోవాలంటే ప్రతిరోజు 15 గంటలు కష్టపడి చదవాలని పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సివిల్స్ చదవాలనుకునే వారు మొదటగా పాత ప్రశ్నాపత్రాలని క్షుణ్ణంగా పరిశీలించి ఏ ఏరియాలో నుంచి ప్రశ్నలు వస్తున్నాయో వాటిని జాగ్రత్తగా పరిశీలించి ప్రిపేర్ కావాలని సూచించారు. వార్తాపత్రికలు ప్రతిరోజు చదివి అందులో వచ్చినటువంటి ముఖ్యమైనటువంటి ఘట్టాలని నోట్ చేసుకొని ఒకటికి రెండు సార్లు రాయాలని సూచించారు. ఇప్పుడు ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్ చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని సమయాన్ని చదువులపై ఏకాగ్రత ఉంచాలని కోరారు. పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా "ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో "సివిల్ సర్వీసెస్ పరీక్షలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ పరీక్షలు సన్నద్ధత" అంశంపై అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గౌడ కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జి ఎన్ శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగావ్ గ్రామంలో జన్మించి పది సంవత్సరాల వయసులో మహాత్మ జ్యోతిరావు పూలేని వివాహం చేసుకొని అణగారిన విద్యార్థుల కోసం పాఠశాలలు నిర్మించారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే కార్మికులు రైతుల కోసం రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేసి ముఖ్యంగా మహిళలకు విద్య నేర్పినారని పేర్కొన్నారు. నేటితరం విద్యార్థులు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో స్థిరపడాలని పేర్కొన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి. రమేష్ బాబు మాట్లాడుతూ 195 సంవత్సరాల క్రితము ఎలాంటి పరిస్థితుల్లో సావిత్రిబాయి పూలే చదువుకొని మొదటి టీచర్‌గా సమాజంలో ఉన్నటువంటి మహిళలకు విద్య నేర్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్.రవి కాంత్, యూనివర్సిటీ పీజీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం కృష్ణయ్య, డా. రవీందర్ గౌడ్, డా. ఎం. గాలేన్న, డా. ఎస్ఎన్ అర్జున్ కుమార్, ఎఐఓబిసిఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్, బిఆర్ఎస్‌వి యూనివర్సిటీ అధ్యక్షులు గడ్డం భరత్ బాబు,యూనివర్సిటీ నాయకులు ఆంజనేయులు, పరుశరాముడు, రామకృష్ణ,రాజేష్,శ్రీకాంత్, శేఖర్,ముకేష్, వర్ధన్,ప్రణీత్,అనూష,వసంత, రత్నకుమారి,వాహిని, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు



తరచూ ప్రమాదాలకు కారణమవుతున్న డివైడర్లను పరిశీలిస్తున్న ఎస్పీ

# బైపాస్‌లో నిఘా కట్టుదిట్టం

- మహబూబ్‌నగర్ బైపాస్‌లో రాంగ్ రూట్ ప్రయాణాలకు చెక్
- ప్రమాదాల నివారణకు జిల్లాఎస్పీ జానకీ తక్షణ చర్యలు
- డివైడర్ కట్టింగులను మూసివేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశం

**మహబూబ్‌నగర్ క్రైమ్, జనవరి 2 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డు లో జరిగే తరచూ ప్రమాదాలపై పోలీస్ శాఖ నిఘా పెట్టింది. డివైడర్ మధ్యలో అక్రమ కటింగ్స్, రాంగ్ రూట్ ప్రయాణాలపై ఇకపై కఠినంగా వ్యవహరించనున్నది. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఛాంబర్‌లో రోడ్డు భద్రతపై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా ఎస్పీ డి.జానకి సంబంధిత పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి విడుదల చేశారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా బైపాస్ రోడ్డులో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను జిల్లా ఎస్పీ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డులో పలుచోట్ల డివైడర్లను అక్రమంగా పగలగొట్టి వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అటు-ఇటు ప్రయాణించడం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వల్ల ఎదురెదురు ఢీకొనే ప్రమాదాలు పెరిగి ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతున్నట్లు జిల్లా ఎస్పీ గుర్తించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడ డివైడర్ కట్టింగులు ఉన్నాయో, ఏ ప్రాంతాల్లో - మిగతా4లో..

# టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

**ర్యాలీలు, ధర్నాలు, సమావేశాలు నిషేధం జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసేయాలి**

**మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 2 ప్రభాతవార్త:** జనవరి 3 నుండి జనవరి 20 వరకు మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని వివిధ పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్న టీజీ టెట్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్-2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణ రోజుల్లో ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదు గురికి మించి గుంపులుగా కూడరాదని సూచించారు. అలాగే ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, మైకులు, డీజేలతో ఉరేగింపులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.పరీక్ష సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లోని ఇంటర్నెట్ -మిగతా4లో..

# చైర్మన్ కుర్చీపై గురి

- లాబీయింగ్ ఆరంభించిన ఇరుపక్షాల ఆశావహులు
- గెలుపుపై కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎవరికి వారే ధీమా
- ఎమ్మెల్యే,సర్పంచుల విజయాల పరంపరను మున్సిపాలిటీలలో కొనసాగించాలని కాంగ్రెస్ యత్నాలు
- చైర్మన్ పదవీ దక్కించుకుని పూర్వవైభవాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు
- వచ్చే నెలలో మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతాయనే ఊహాగానాలు



లిక్కి నవీన్‌గౌడ్



కెంద్యాల శ్రీనివాస్



టి మురళిధర్‌గౌడ్

**భూత్పూర్,జనవరి 2,ప్రభాతవార్త :** త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికలకు అప్పుడే హల్‌చల్ మొదలైంది.నోటిఫికేషన్ వెలువడకము నుపే అధికార,విపక్ష నాయకులు తమ తమ పార్టీల అధినాయకులతో లాబీయింగ్ ఆరంభించా రనే చెప్పాలి.జిల్లాలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, కొత్తకోట, భూత్పూర్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలో మహబూబ్‌నగర్ తప్పా మిగిలిన నాలుగు మున్సిపాలిటీలు(జడ్చర్ల,దేవరకద్ర, కొత్తకోట, భూత్పూర్) కొత్తగా ఏర్పడినవే.కొత్తగా ఏర్పడిన భూత్పూర్ మున్సిపాలిటీ ఏర్పడిన అనతికాలంలోనే జాతీయ స్థాయిలో పలు అవార్డులు దక్కించుకుంది.ఈ సారి భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవీ రిజర్వేషన్ ఎవరికి దక్కుతుందోనన్న ఆందోళన ఆశావహుల్లో నెలకొంది. భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవీ బీసీ లేదా జనరల్‌కు రిజర్వు అయితే మాత్రం ఇరు పక్షాలలో బలమైన పోటి నెలకొంటుందని పలువురు భావిస్తున్నారు.బీసీకి కానీ,జనరల్‌కు కానీ కేటాయిస్తే అధికార పార్టీ నుంచి భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ మేరకు నవీన్‌గౌడ్‌కు ఎమ్మెల్యే జీఎంఆర్ నుంచి గ్రీన్‌సిగ్నల్ అందినట్లు తెలుస్తోంది.మున్సిపాలిటీ చైర్మన్ పదవీ దక్కించుకునేందుకు అధికార పార్టీ నేత లిక్కి నవీన్‌గౌడ్ పరోక్ష ప్రచారాలు ఆరంభించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే ఎన్నికల అనంతరం గడిచిన ఏడాది కాలంగా అంతర్గతంగా నవీన్‌గౌడ్ చైర్మన్ పదవీపై గురిపెట్టి పరోక్ష ప్రచారం చేస్తున్నారు. భూత్పూర్ పట్టణంలో జరిగిన బోనాల పండుగను తన సొంత ఖర్చుతో భాగ్యనగరం నుంచి పోతరాజులను రప్పించి ముందెన్నడూ లేని విధంగా తన నేతృత్వంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఇదేవిధంగా గణేష్ ఉత్సవాలకు ఒక్కో మండపానికి రు.30 వేలు వెచ్చించి భూత్పూర్ పట్టణంలోని ప్రతీ వార్డులో మండపాలను నిర్మించే విధంగా చర్యలు తీసుకున్నారు.యాదవుల సదర్ ఉత్సవాలకు తన వంతు సహకారమం దించి ఉత్సవాల నిర్వహణకు తోడ్పడ్డారు.ఇక ఇయర్ ఎండింగ్ రోజు పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి విందునేర్పాటు చేసి ఇటు యువకులు,అటు వార్డుల ప్రజల్ని ఆకట్టుకుని -మిగతా4లో..

# అక్రమ మైనింగ్‌ను అరికట్టే విధంగా చర్యలు

**ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు రంగం సిద్ధం**

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**



అధికారులతో సమావేశమైన అదనపు కలెక్టర్

**వనపర్తి, జనవరి 2 ప్రభాతవార్త :** జిల్లాలో అక్రమ మైనింగ్‌ను అరికట్టే విధంగా చర్యలుతీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో అక్రమ మైనింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు కావాల్సిన అన్ని చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ సూచన మేరకు జిల్లాలో అక్రమ మైనింగ్ ను సీసీ కెమెరాల ద్వారా అరికట్టేందుకు కీలకమైన మార్గాలను గుర్తించాలని పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులకు సూచించారు. సంబంధిత కీలకమైన పాయింట్లను ప్రభుత్వానికి నివేదించిన తర్వాత ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ పై పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, ఇరిగేషన్, రవాణా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ రవాణాను అరికట్టేందుకు సీసీ కెమెరాల అమర్చుటకు కీలకమైన ప్రాంతాలను గుర్తించి మైనింగ్ శాఖకు నివేదించాలని సూచించారు. సమావేశంలో మైనింగ్ శాఖ ఏడి గోవిందరాజులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిఐ కృష్ణయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా నిలుస్తున్న పోలీసు, షీ టీం

- డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ
- మీ భద్రతే మా బాధ్యత - మీరు ఒంటరిగా లేరు
- భయం వద్దు.. మౌనం అవసరం లేదు మీ వెనుక పోలీసులు ఉన్నారు
- అపాయం వస్తే ఆలస్యం కాదు 100కు లేదా 603923211కు కాల్ చేయండి
- విద్యార్థినుల భద్రతే దేశ భవిష్యత్తు - చట్టపరమైన అవగాహనతో ముందుకు రండి




విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ

**వనపర్తి,జనవరి 2 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు షీ టీం, భరోసా సెంటర్, AHTU ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో మహిళలు, బాలికలకు భద్రతా భరోసా కల్పించే లక్ష్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడుతూ, మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీరు మాట్లాడితే పోలీస్ శాఖ వినిపిస్తుంది" అనే నమ్మకాన్ని కలిగించారు. ఒక మహిళ భయంతో మౌనంగా ఉండకూడదు. ఒక బాలిక కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి రాకూడదు. అందుకే పోలీస్ శాఖ మీ పక్కనే ఉంది. మీ వెనుకే నిలబడి ఉంది. షీ టీం అంటే కేవలం పోలీస్ యూనిట్ కాదు -ఇది ఒక ధైర్యం.. ఒక భరోసా..ఒక ఆశ. ఈవ్‌టీజింగ్,స్టాకింగ్, వేధింపులు, ఆన్‌లైన్ బెదిరింపులు ఎదురైనప్పుడు ఇది చిన్న విషయం అని అనుకోకండి.మీబాధను -మిగతా4లో..

## ఇందిరమ్మ చీరల పంపిణీ పునఃప్రారంభం



ఇందిరమ్మ చీరలు అందజేస్తున్న సర్పంచ్

**ధన్వాడ, జనవరి 2 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని యంనోని పల్లి గ్రామంలో శుక్రవారం మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయగా, ఎలక్షన్ కోడ్ ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పుడు చీరల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయనాగేశ్వర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన సంక్షేమ కార్యక్రమాలను ఇప్పుడు క్రమబద్ధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక భద్రత, గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పథకం మహిళల కు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ సహాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుంబ, గ్రామాభివృద్ధిలో భాగస్వాములవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సిద్ధప్ప, మహిళా సంఘాల అధ్యక్షురాలు చంద్రకళ, వీవో సచిన్, అలాగే కాంగ్రెస్ నాయకులు బోయ పెద్ద నర్సింలు, నవాబ్ మియా, బోయ నర్సింలు, యాదయ్య, శశిధర్, గౌనిచంద్రకాంత్, నర్సప్ప, సిద్ధప్ప, అశోక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నవాబుపేట, జనవరి 2 ప్రభాతవార్త :** మాజీ పార్లమెంట్ సభ్యులు గురుకుంట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మాజీ పార్లమెంటు సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బాణసంచాలు టపాసులు పేల్చి కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండలకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జై బిఆర్ఎస్, జై శ్రీనివాస్‌రెడ్డి,జై ఎమ్మెస్సార్ నినాదాలతో మాజీ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మాడెమోని నర్సింలు రవీందర్ రెడ్డి,మాజీఎంపీపీ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ అనంతయ్య.ఎంపిటిసి సత్యం.మాజీ సర్పంచ్ గోపాల్,రుద్రారం కృష్ణయ్యగౌడ్, రుద్రారం సర్పంచ్ రవీందర్, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురైతే ఫిర్యాదు చేయండి: షీ టీమ్





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం

**ధన్వాడ, జనవరి 2 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో శుక్రవారం షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో షీ టీమ్ ప్రతినిధి కవిత మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అల్లరి మూకల,వేధింపులకు పాల్పడేవ్యక్తులపై చట్ట ప్రకారం కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈఅవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై నమ్మకం పెరిగిందని తెలిపారు.

## పెనిమెళ్ళలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



పెనిమిళ్ళలో విద్యుత్తు ట్రాన్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ మెడసాని శీలత విజేందర్ రెడ్డి

**ఉప్పునుంతల, జనవరి 2 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీలో భాగంగా తొలి హామీలో భాగంగా గ్రామంలో విద్యుత్ లో ఓల్టేజి తీర్చేందుకు తమిళనాడు ఎఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో విద్యుత్తు ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పెనిమెళ్ళ గ్రామ సర్పంచ్ మేడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి తెలిపారు. విడతల వారీగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని గ్రామ సర్పంచ్ మెడసాని శ్రీలత తెలిపారు. గ్రామాభి వృద్ధికి తమ వంతు కృషి చేస్తామని గత పాలకుల కంటే మెరుగైన పాలన అందిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. గ్రామ సమస్యలపై తమ దృష్టి కి తెచ్చే సమస్యను పరిష్కరిస్తానని పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



ఎస్సై వెంకట్ రెడ్డి చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ పంపిణి

**ఉప్పునుంతల, జనవరి 2 ప్రభాతవార్త :** మండలంలోని తాడురు అవి కూడా ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పునుంతల ఎస్ఐ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆయన ఆకాంక్షిస్తూ, విద్యార్థి దశలో తప్పుడు మార్గాలు ఉంచుకోకుండా విద్యపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష కు హాజరు కావడానికి అందిస్తున్న స్టడీ మెటీరియల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. గురుకుల పాఠశాల ప్రవేశానికి విద్యార్థులు కష్టపడుతున్న తీరును పరిశీలించి తమ వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప్పునుంతల ఎస్సై వెంకట్ తో పాటు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న దాతలు సాయి, రమేష్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే ఆశయాలు కొనసాగిద్దాం



సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

**జడ్చర్ల, జనవరి 2 ప్రభాతవార్త :** బాదేపల్లి పట్టణంలో సంస్కార భారతీయ ఆధ్వర్యంలో శుక్రవారం సత్యనారాయణ స్వామి దేవాలయ ఆవరణలోని సరస్వతి శిశు మందిర్‌లో సావిత్రి పూలే బాయి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు పద్మలీల,వక్తలుమాట్లాడుతూ ఆమె జీవితచరిత్ర విద్యార్థులకు వివరిస్తూదేశంలో సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే ఆశాలను కొనసాగిద్దాం ఆమె చేసిన సేవలను మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సభ్యులు మాతృ శక్తి లావణ్య, వాసవి క్లబ్ సభ్యులు వాసవి, భువనేశ్వర్, హైమావతి, రాధా, కళావతి, కిరణ్మయి, సంస్కార భారతి జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రాధాకృష్ణ, సరస్వతి శిశు మందిర్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో నట్టల నివారణ మందులు పంపిణీ

**ఉప్పునుంతల,జనవరి2 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న శిబిరంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పశుసంవర్ధకశాఖ వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో మొత్తం 43 58 జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. 22 నుంచి 2.01. 2026 వరకు మండలంలో 36335 జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పశు సంవర్ధక శాఖ అధికారి డా. ప్రవీణ్ కుమార్ వివరించారు. ముగింపు రోజైన శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల లో నిర్వహించిన శిబిరానికి అన్యోన్యంగా స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులుతో పాటు అంతటి శైలజ వెంకటయ్య తోపాటు నాయకులు అనంతరెడ్డి, నరసింహారెడ్డి, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, జెవిఓ శ్రీను, ఓఎస్ మిరాజ్, హబీబ్, గోపాల మిత్రలు కొట్టే తిరుపతయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నుంచి తరలిపోయే ప్రమాదంలో వ్యవసాయ కళాశాల

- వ్యవసాయ డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలి
- 2022లో మంజూరైన కళాశాలలో పడకేసిన సౌకర్యాలు
- పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్న వైనం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల వివరాలు తెలుసుకుంటున్న రాచాల



సొంత భవనం లేక కోళ్ల షెడ్డు లో వ్యవసాయ కళాశాల నిర్వహణ

**వనపర్తి, జనవరి 2,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాకు మంజూరైన వ్యవసాయ మహిళ డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని పెద్దగూడెం గ్రామ శివారులో గల వ్యవసాయ మహిళ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా మారాయని అన్నారు. 2022లో రాష్ట్రంలో రెండు కళాశాలలు మంజూరు కాగా ఒకటి కరీంనగర్, మరొకటి వనపర్తికి మంజూరు కావడం జరిగిందని, ఏ విద్య సంస్థకైనా సంవత్సరాలు గడిచే కొద్దీ సదుపాయాలు మెరుగు పడతాయని, కానీ జిల్లాకు మంజూరైన కళాశాల విషయంలో మాత్రం సౌకర్యాలు మెరుగు పరచకపోగా కళాశాలనే జిల్లా నుంచి తరలిపోయే ప్రమాదం వాటిల్లుతుంది అన్నారు. బీసీ గురుకుల సొసైటీలో కొనసాగుతున్న ఈ కళాశాలలో 80 శాతం సీట్లు బిసి విద్యార్థులకు, మిగతా 20 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని, ఇప్పటికీ 336 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఇటీవల కేటాయించిన మొదటి సంవత్సరం సీట్లలో హైదరాబాద్ లోని ప్రొ॥ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకొని కేటాయించడం జరిగిందన్నారు. అక్రిడిటేషన్ సమస్య ఉండటం వల్ల విద్యార్థులకు పిజి చేయడానికి, చదివిన చదువుకు గుర్తింపు లేకుండా ఉంటుందని కారణంతో అధికారులు యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ ఉచిత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు పాలెం, హైదరాబాద్ యూనివర్సిటీలో చదవాలంటే ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక భారం పడుతుందని, ఈవిధంగా బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయాలనే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో ఉన్న నాయకులు ఈ కళాశాలపై ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదని, అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఇలా మహామహులు ఉన్నప్పటికీ కళాశాల తరలిపోయే ప్రమాదం ఉందన్న సోయి మరిచారా అని ప్రశ్నించారు. ఇటీవల గత రెండు నెలల క్రిందట గోపాల్ పేట మండలం పొలికేపాడు గ్రామంలో 40 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ కేటాయించినట్లు తెలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదివిన వనపర్తిలో ప్రభుత్వ కళాశాలలకు సొంత భవనం ఎందుకు నిర్మించలేకపోతున్నారని, కోళ్ల షెడ్డులో కొనసాగుతున్న కళాశాలలో విద్యార్థులు విష సర్పాలకు భయపడుతూ బిక్కుబిక్కుమంటూ విద్యను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కళాశాలను సందర్శించి పక్కాభవనం నిర్మించాలని, అలా చేస్తేనే కళాశాల ఇక్కడి నుంచి తరలిపోకుండా ఉంటుందని, లేని పక్షంలో బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ జెఎసి నాయకులు దేవర శివ, అంజన్న యాదవ్, ధర్మేంద్ర సాగర్, రాఘవేందర్ గౌడ్, అస్కని రమేష్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్ గౌడ్, కురుమూర్తి, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోవర్స్ పరికర పనితీరుపై పకడ్బందీగా శిక్షణ

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్



రోవర్స్ యంత్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి,జనవరి 2 ప్రభాతవార్త:**భూ కొలతలు అత్యంత ఖచ్చితత్వంతో కొలిచే రోవర్స్ పరికర పనితీరుపై పకడ్బందీగా శిక్షణ పొందాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యానాయక్ అన్నారు.తెలంగాణ సిడిఎల్ఎ నిర్దేశించిన మేరకు భూభారతి చట్టంప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుకింద వనపర్తిజిల్లాలోని 15మండలాల్లోని 70గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు రోవర్స్ యంత్రాలను పంపడం జరిగింది. జనవరి,1,2వతేదీల్లో రెండు రోజులపాటు జిల్లాలోని 10మంది సర్వేయర్లను పోలీస్ పరేడ్ మైదానంలో చంద్రకాంత్ ట్రైనర్ శిక్షణఇవ్వగా శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రివర్స్ యంత్రాన్ని ఉపయోగించి భూకొలతలు ఏవిధంగా చేయాలి ఎలాంటి ప్రామాణికలు తీసుకోవాలి అనే అంశాలను బాగా నేర్చుకోవాలని ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు (3) రోవర్స్ యంత్రాలు రావడం జరిగిందని అత్యంత ఖచ్చితత్వంతో కొలిచే రోవర్స్ యంత్రాలను ఎలా ఉపయోగించాలో తరువాత కాలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్లకు సైతం శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. భూభారతి కింద వనపర్తి జిల్లాలోని 70 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంజైమెంట్ సర్వే చేసి భుదార్ నెంబరు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎడి సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్‌డియం శిల్ప, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల అధిక వినియోగంతో దుష్పరిణామాలు

- నీరు,నేల కాలుష్యం అవుతుంది
- మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్
- విద్యార్థులకు ఎరువుల వినియోగంపై అవగాహన





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఏఓ వెంకటేష్

**జడ్చర్ల, జనవరి 2 ప్రభాతవార్త :** ఎరువఉల అధిక వినియోగం వల్ల భూమితో పాటు నీరు కూడా కాలుష్యం అవుతుందని మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ విద్యార్థులకు వివరించారు. జడ్చురన్ల మండలం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, చిట్టబోయినపల్లిలో శుక్రవారం సూనకల్ సాయి హెల్దీ అండ్ ఫెర్టిలిటీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో 7,8,9 తరగతులకు సంబంధించిన 50 మంది విద్యార్థులకు మట్టి యొక్క ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణ ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాల లభ్యతపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 50 మంది విద్యార్థులు 50 మంది రైతులను ఎన్నుకొని ఆ రైతుల పొలాల్లా మట్టి నమూనాలను ఎలా సేకరించాలో అవగాహన కల్పించారు. విచక్షణ రహితంగా ఎరువులు వినియోగించినట్లు అయితే నేల, జల వాతావరణ కాలుష్యం అవుతుందని, ఎరువులపై వృథా ఖర్చు చేయడం వలన సాగుపై ఖర్చు అధికం అవుతుందని వివరించారు. తదనంతరం మట్టి నమూనా సేకరణ విధానంపై క్షేత్రస్థాయి డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్, భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి రేవతి, రాజాపూర్ వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నవనీత, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి , నోడల్ అధికారి ఆయుషా పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా తొలిరోజు మైసమ్మ జాతర



పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఆలయ సభ్యులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు

**నవాబ్ పేట,జనవరి 2 ప్రభాతవార్త :** శ్రీ మహిమాన్విత మైసమ్మ జాతరలో భాగంగా ఆలయ చైర్మన్, ఈవో నర్సింలు గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ ధర్మకర్తల మండలి గ్రామ ప్రజా ప్రతినిధులు, ఆలయ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి జాతర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముందుగా కాకర్లపహాడ్ గ్రామంనుంచి భక్తులు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు డప్పులు బాజా భజంత్రీలు, వాయిద్యాలు,బోనాలు, విద్యార్థుల కోలాటాల మధ్య ఊ రేగింపుగా తరలివచ్చారు.గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్,ఆలయచైర్మన్, ఈఓ గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.కాకర్లపాడు గ్రామంనుండి భాజా బజంత్రీలతో యువకుల యువతుల కోలాటాలు, ఆటపాటలతో భజన భక్తుల బృందంతో అంగరంగ వైభవంగా నడుచుకుంటూ నృత్యాలు చేస్తూ పర్వతాపూర్ మైసమ్మ ఆలయం వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరసింహులు చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్లు గ్రామ సర్పంచ్ బాలయ్య డిప్యూటీ సర్పంచ్ అంబేద్కర్, గ్రామ ప్రజా ప్రతినిధులు మైనుద్దీన్, నరేందర్, మాధవులు, మల్లేష్, గోపాల్, ఆలయ పూజారులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, యువకులు, యువతులు, గ్రామస్తులు, జాతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుంది



సమావేశంలో మాట్లాడుతున్న మేరువా రాజు

**ఆత్మకూర్ జనవరి 2, ప్రభాతవార్త:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన గత్యంతరం బిజెపికి లేదని నారాయణపేట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీజేవైఎం రాష్ట్ర నాయకులు మెరువరాజు వెల్లడించారు. శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమ్మహాక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో పాయికారి ఒప్పందం కూర్చోవడం మూలంగానే గత నెలలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి కొన్ని స్థానాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. ఆ రెండు పార్టీలు లోపాయి కారీగా ఒప్పందం కూర్చుంటూనే అనవసరంగా బిజెపి పార్టీపై బురద జల్లుతున్నాయని ఒంటరిగా పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ మరియు టిఆర్ఎస్ పార్టీలకు లేకపోవడం మూలంగానే బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నాయని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతున్న విషయాన్ని గుర్తించి గ్రామీణ ప్రాంతాలలో సైతం ప్రజలు బిజెపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అందులో భాగంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నారాయణపేట మరియు వనపర్తి జిల్లాల్లో మున్సిపాలిటీలను బిజెపి హస్త గతం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు రాయితీలను కార్యకర్తలు ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యపర్చాల్సిన సమయం ఆసన్నమైందని అందులో భాగంగానే ప్రతి మున్సిపాలిటీ కేంద్ర పరిధిలో బిజెపి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు పట్టణ బిజెపి అధ్యక్షులు మండల సురేష్ అధ్యక్షత వహించగా బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్, తమలి విజయ్, మణి వర్ధన్ రెడ్డి, బాలకృష్ణ, మైనారిటీ నాయకులు సమ్మర్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరపల్లి ఆంజనేయులు, బోరెల్లి రాము, రాజు, వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.. ఇదిలా ఉండగా శుక్రవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల కార్యకర్తల సమహక సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ ఆత్మకూరు మండలంలోని గుంటుపల్లి గ్రామ ఉపసర్పంచ్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్లన్న తదితరులకు సమావేశానికి ఆహ్వానం అందలేదంటూ అలక వహించినట్లుగా తెలిసింది. మండల పరిధిలో జరిగే ప్రతి సమీక్ష సమావేశాలకు తరతమే లేకుండా తాము అందరి నాయకులను ఆహ్వానిస్తున్నామని మున్సిపల్ సన్నాహక సమావేశానికి తమకు ఎందుకు ఆహ్వానం పంపలేదో తెలియడంటూ మనోహర్ గౌడ్ ప్రభాతవార్తతో అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి

**దేవరకద్ర, జనవరి 2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గుడిబండ గ్రామానికి చెందిన కందూరు కిష్టమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుడిబండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన అధికారి



ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేస్తున్న అధికారి

**అలంపూర్ జనవరి 2, ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో యూరియా మరియు ఇతర ఎరువుల తనిఖీ కార్యక్రమం భాగంగా, జిల్లా వ్యవసాయ అధికారి శక్రియనాయక్ అయిజ పట్టణంలోని ఎరువుల దుకాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులకు తగిన మోతాదులో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ అవసరానికి అనుగుణంగా యూరియాను కొనుగోలు చేయవచ్చని సూచించారు. యూరియా కొనుగోలు చేసేందుకు రైతులు తమ ఆధార్ కార్డు మరియు పొలం పాస్‌బుక్ తీసుకుని కొనుగోలు కేంద్రాలకు వెళ్లి, వివరాలను నమోదు చేసుకున్న తర్వాత యూరియా బస్తాలను పొందవచ్చని జిల్లా అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఉప్పునుంతల,జనవరి2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల బీసీ కాలనీకి చెందిన శానమోనీ ఉషన్న గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో అంత్యక్రియలకు బీసీకాలనీ యువకులు డబ్బును సేకరించి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అదేవిధంగా కాలనీవాసులు దాదాపు 25 వేల రూపాయలు సేకరించి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. బిసి కాలనీలో నిరుపేద కుటుంబంలో ఎవరు మరణించిన తాము అండగా నిలుస్తామని భరోసా కల్పిస్తూ కాల్నివాసులు ఐక్యత చాటుకున్నారు. దీంతో యువకులు చేస్తున్న సాహసాన్ని కాలనీవాసులు అభినందించారు.

## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర,జనవరి 2 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, బొకే అందజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష లను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఆల శ్రీకాంత్‌రెడ్డి



వివాహానికి హాజరైన గ్రామ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి

**భూత్పూర్,జనవరి 2,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ నాయకుడు జహంగీర్ సోదరి వివాహానికి గ్రామ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచి ఆలతో పాటు వార్డు సభ్యులు రామకృష్ణ,నవీన్,యేశమోని శశిబాబు పార్టీ నాయకులు జాకీర్,చట్కరి శశిబాబుపాల్గొన్నారు.


పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న డిఈఓ

## పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

**బిజినపల్లి, జనవరి2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ను డీఈఓ జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు వివరాలు,విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తరగతి గదిలో ఉపాధ్యాయు రాలి బోధన ద్వారా పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను పరిశీలించి, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ రిజిస్టర్స్, పాఠశాలలో ఉపయోగించే అన్ని రకాల రికార్డులను, మధ్యాహ్న భోజనం సంబంధించిన అన్నివిషయాలు పరిశీలించి తనిఖీచేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. ప్రభాకర్, సహోపాధ్యాయులు అలేఖ్య,మండల విద్యాధికారి రఘునందన్, డాటా ఆపరేటర్ బాలయ్య పాల్గొన్నారు.

## పేట పాత వైద్యశాలలోనే ఓపీ సేవలు ప్రారంభం


ఓపి సేవలు ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణపేట, జనవరి2 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణ కేంద్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నగర నడిబొడ్డున పాత బస్టాండ్ సమీపంలో ఉన్న పాత వైద్యశాలలోనే ఓపీ సేవలు ప్రారంభమయ్యాయి.పట్టణ ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో అర్బన్ హెల్త్ సెంటర్‌నుఈ భవనానికి తరలించారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులను జిల్లా ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. వైద్య పరీక్షల కోసం ల్యాబ్ సదుపాయంమందుల కోసం మెడికల్ షాప్‌ను కూడాఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్ రెడ్డి కృషి ఫలితంగానే ఓపీ సేవలు ప్రారంభమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. నేడు మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ మోహన్, హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు కొర్వర్ కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కోణంగేరి హన్మంతు,ఆర్‌టీఏ సభ్యుడుపోషల్‌రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.ఓపీ సేవలు ప్రారంభమవడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారులు


షోకాజ్ నోటీస్ అందజేస్తున్న జిల్లా వైద్యాధికారి

**వడ్డేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :** ఆరోగ్యశాఖ వైద్యాధికారి డా. జె. సంధ్యా కిరణ్మయి ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రసూనా రాణి శుక్రవారం శాంతినగర్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయి హిమాన్ ఆస్పత్రిని, క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ 2010 యాక్ట్ రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మాధవ్ కృష్ణ అనే వ్యక్తి ఈ హాస్పిటల్ నడుపుతున్నందున డిఎంహెచ్ఓ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ హాస్పిటల్‌ని సీజ్ చేయడం జరిగింది. తదనంతరము మౌనిక హాస్పి టల్‌లో ఈసీజీ మరియు ఎక్స రే,మిషన్లు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా వాడుతున్నందు వల్ల,బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ సక్రమంగా లేనందువల్ల డైరెక్టర్ మురళి శ్రీనివాస్‌కి షో కాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. బాలాజీ హాస్పిటల్లో ఈసీజీ, ఎక్స రే మిషన్లు రిజిస్ట్రేషన్ లేకుండా వాడుతున్నందు వల్ల, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ సక్రమంగా లేనందువల్ల, హాస్పిటల్ రికార్డ్స్ నిర్వహణ సక్రమంగా లేనందువలన హాస్పిటల్ డైరెక్టర్‌కి షో కాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ. డెమో.కే మధుసూదన్ రెడ్డి, జె.నరసయ్య (సీఈఏ సెక్షన్), డ్రగ్ ఇన్స్పెక్టర్, వినయ్, ఎస్సై నాగ శేఖర్‌రెడ్డి, ఆర్ఐ సర్దార్ మియా పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంది

**గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్**

**యూరియా పంపిణీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**


యూరియా కేంద్రాలను పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

**వడ్డేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :** అలంపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో యూరియా ఇతర ఎరువుల తనిఖీ కార్యక్రమం భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి సక్రియానాయక్ వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్, జులేకల్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులకు తగిన మోతాదులో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ అవసరానికి అనుగుణంగా యూరియాను కొనుగోలు చేయవచ్చని సూచించారు. యూరియా కొనుగోలు చేసేందుకు రైతులు తమ ఆధార్ కార్డు, పొలం పాస్‌బుక్ తీసుకుని కొనుగోలు కేంద్రాలకు వెళ్లి, వివరాలను నమోదు చేసుకున్న తర్వాత యూరియా బస్తాలను పొందవచ్చని జోగులాంబ గద్వాల జిల్లా అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి, ఏఈఓలు రవీందర్ రెడ్డి చంద్రకళ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర

**నారాయణపేట, జనవరి2ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జాతీయ అగ్రనేత, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ ఎబి బర్ధన్ పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ ఎం.బాల నరసింహ, సిపిఐ పేట జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగినజిల్లా సమావేశానికి చౌడపురం శ్రీనివాస్‌అధ్యక్షత వహించారు. ఎం.బాల నరసింహ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ఆర్ఎస్ఎస్‌కు అలాంటి చరిత్ర లేదని విమర్శించారు. బీజేపీ నేతలు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న ఆనవాళ్లు లేవని అన్నారు. బీజేపీ మనస్పూర్తిగా మద్దతిస్తుందా లేదా అన్నది ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో కుల సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 18న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.


కామ్రేడ్ ఎబి బర్ధన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# మంత్రి ఇలాకాలోనే ఉపాధ్యాయుల కొరత

**ఫిజిక్స్ టీచర్ లేక మైనారిటీ, బీసీ విద్యార్థుల చదువుకు తీవ్ర అంతరాయం**

**నారాయణపేట, మక్తల్, జనవరి 2 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ఉన్న మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఫిజిక్స్ టీచర్ కొరతతో విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోంది. గతంలో పనిచేసిన ఫిజిక్స్ టీచర్‌ను మహబూబ్‌నగర్‌కు బదిలీ చేయడంతో ఏర్పడిన ఖాళీని దాదాపు రెండేళ్లుగా భర్తీ చేయకపోవడం గమనార్హం. ఈ కారణంగా 8, 9, 10వ తరగతుల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పదో తరగతి బోర్డు పరీక్షలు సమీపిస్తున్న వేళ ఫిజిక్స్ వంటి కీలక సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు లేకపోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. సరైన మార్గదర్శకం లేక విద్యార్థులు స్వయంగా చదవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ పాఠ్యాంశాలు పూర్తిగా అర్థం కావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఈ విషయమై విద్యార్థులు, తల్లిదండ్రులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం కనిపించలేదని ఆరోపిస్తున్నారు. తమ పిల్లల చదువు తీవ్రంగా దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. గతంలో చేసిన ఫిర్యాదులకు స్పందన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది రీజినల్ లెవెల్ కో-ఆర్డినేటర్, అకాడమిక్ కో-ఆర్డినేటర్, విజిలెన్స్ ఆఫీసర్ వంటి పర్యవేక్షణ వ్యవస్థలు ఉన్నప్పటికీ ఈ సమస్య వారి దృష్టికి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వారి నిర్లక్ష్యం వల్లే మక్తల్ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఇప్పటి వరకు 8,9,10వ తరగతులకు ఫిజిక్స్ బోధించే ఉపాధ్యాయురాలిని నియమించలేకపోయారని తోటి ఉపాధ్యాయులు గుసగుసలాడుకుంటున్నట్లు సమాచారం. బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి ఇలాకా మక్తల్‌లోనే ఈ పరిస్థితి కొనసాగుతుండటం పట్ల ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. మైనారిటీ గురుకులంలో చదువుతున్న బీసీ వర్గానికి చెందిన విద్యార్థులకు ఈ విధంగా అన్యాయం జరుగుతుండటం మంత్రి దృష్టికి రాలేదా? లేక తెలిసినా పట్టించుకోలేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి ఉన్న ప్రాంతంలోనే ఈ పరిస్థితి ఉంటే, జిల్లా ఇతర ప్రాంతాల్లో మైనారిటీ బీసీ విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళనను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ఇలాకాలోనే ప్రభుత్వ సేవలు సక్రమంగా అమలు కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధితశాఖ అధికారులు తక్షణమేస్పందించి అర్హత కలిగిన ఫిజిక్స్ టీచర్‌ను నియమించివిద్యార్థుల చదువుకు భరోసా కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.


పట్టణంలో ఉన్న మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

**జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణ పేట, జనవరి 2 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా జాజాపూర్ గ్రామ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఎంతో ఉపయోగపడతాయని నారాయణపేట జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సైన్స్ అంటే తనకు ఎంతో ఇష్టమని, తాను ఇంజినీర్ నని తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఉండగా నారాయణపేట జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు రావడం తనకు అదృష్టమని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. చిన్న ప్పటి నుంచే చిన్న చిన్న ప్రయోగాలు చేయాలని, విఫలమైనా నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్స రంలోపు కోస్గిలో బిర్లా ప్లానిటోరియం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ సైన్స్ ఫిక్షన్ దినోత్సవం రోజున ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందకరమని అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.


సైన్స్‌ఫేర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ ప్రతీక్ జైన్

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

**అభివృద్ధిలో గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుదాం : సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు**

**ఉప్పునుంతల, జనవరి 2 ప్రభాతవార్త :** నూతన సంవత్స రంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షిస్తూ అందరి సహకారంతో అభివృద్ధిలో గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుదామని ఉప్పునుంతల సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అందరి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ముందుకు సాగాలని, సమస్యలుంటే ప్రజలు నేరుగా విన్నవించుకోవాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమంలో తాము పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య అరికట్టాలని గ్రామస్తులు గ్రామసభలో కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు తొలగించడానికి తప్పు పట్టారు. పాత పేరుని కొనసాగించాలని గ్రామసభలో తీర్మానించారు. అదేవిధంగా ఉప్పునుంతలలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, నాయకులు ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. సమావేశానికి ముందు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామసభ కొనసాగింది. గ్రామంలో నెలకొన్న సమస్యలపై పలువురు గ్రామసభలో విన్నవించుకున్నారు. గ్రామసభకు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులుతో ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడుతో పాటు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిపిఓ ఆంజనేయులు, నాయకులు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, సూరం నారాయణరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు

## ఎన్ని రాజకీయ నాటకాలు వేసిన పేట మున్సిపల్ చైర్మన్ సీటు బీజేపీదే

**నారాయణ పేట, జనవరి 2 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు మణిశంకర్ మాట్లాడుతూ బీజేపీ పోరాటం వల్లనే జిల్లా కేంద్రంలో ప్రాథమిక చికిత్స సేవలు తిరిగి ప్రారంభమయ్యాయని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చౌకబార్ రాజకీయాలు చేస్తూ బీజేపీపై అవాస్తవ నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కుంభం శివకుమార్ రెడ్డి ఏ హోదాలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో సమీక్షలు నిర్వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. డీసీసీ అధ్యక్ష హోదాలో ఉండి ప్రభుత్వ కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని విమర్శించారు. పూటకో పార్టీ, గంటకోకండువా మార్చిన నాయకుడికి ఎమ్మెల్యే టికెట్ కూడా రాకపోవడం ఆయన నైతికతకు నిదర్శనమని అన్నారు.తమ నాయకుడు మాత్రం ఒకే పార్టీలో నిలబడి నైతికతను చాటుకు న్నారని చెప్పారు.69 జీఓ కోసం జరిగిన అఖిలపక్ష ఉద్యమం, జిల్లా ఉద్యమాల సమయంలో కాంగ్రెస్ నాయకుడు ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. జిల్లా ఆస్పత్రికి కేంద్రం జీఓ ఎంఎస్ నెం.149/2020 ద్వారా 66 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని గుర్తుచేశారు. ఆస్పత్రి మార్పుతో జరిగిన ఘటనలకు బాధ్యులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఎన్ని రాజకీయ నాటకాలు వేసినా నారాయణపేట మున్సిపల్ చైర్మన్‌సీటు బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీల అమలుపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.


మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**అలంపూర్ జనవరి2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపిన ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్.అనంతరం సంపత్‌కుమార్ ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన నీటి పారుదల శాఖ సమావేశంలో ముఖ్య మంత్రితో కలిసి పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ప్రజలకు అన్ని విధాల అనుకూలంగా పరిపాలన అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలను ముందుకు తీసుకు వెళుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న ప్రజలందరికీ నూతనసంవత్సర శుభాకాంక్షలు ఈ సంవత్స రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో దూసుకు వెళ్తున్నారని అన్నారు.


ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఐసీసీ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

## స్వయంభూ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

**అలంపూర్ జనవరి2, ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండలంలోని వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జాతర సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్, అంతకుముందు వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.పెద్దదిన్నె గ్రామంలో వైకుంఠ ఏకాదశినీ పురస్కరించుకుని జరుగుతున్న వేడుకలకు దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి విచ్చేసి శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని సంపత్ కుమార్ దర్శించుకోవడం జరిగింది. ఆలయాలలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల విశిష్టతల గురించి వారికిఆలయాచకులు వివరించారు.అనంతరం ఆ గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ అభ్యర్థులను సంపత్‌కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ నీలి శ్రీనివాస్, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,ఇటిక్యాల మండల స్థాయి నాయకులు మరియు పెద్దదిన్నె గ్రామ సర్పంచ్ సుజాత మద్దిలేటి ఉప సర్పంచ్ ,,మండల అధ్యక్షులు రుక్మానంద రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయచంద్ర రెడ్డి స్వాములు, సోమిరెడ్డి, నర్సి రెడ్డి శ్రీనాథ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు


విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

**దేవరకద్ర, జనవరి 2 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని పేరూర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం డా.నవాజ్ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ 70 మంది విద్యార్థిని విద్యార్థులకు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ రకాల ఆరోగ్య రుగ్మతలకు మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు వయసుకు అనుగుణంగా బరువు ఉన్నారా లేదా అనేది చూడడంతో పాటు హిమోగ్లోబిన్ టెస్ట్ తదితర పరీక్షలు నిర్వహించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు, చర్మానికి సంబంధించినవి, రక్త హీనతకు సంబంధించి, పరీక్షలు నిర్వహించి రుగ్మతలకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్నఎంపీహెచ్ఈఓ, సత్యమ్మ పీహెచ్ఎన్, రాజు హెచ్‌డబ్ల్యుఓ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా ప్యాకెట్ల పట్టివేత


గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నారాయణ పేట, జనవరి 2 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్, జర్దా ప్యాకెట్లను అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, మణికంఠ శెట్టి తండ్రి వీరేష్ శెట్టి నివాసంలో తనిఖీలుచేపట్టారు.ఈ తనిఖీలలో భారీమొత్తంలో గుట్కా ప్యాకెట్లు లభ్యమయ్యాయని,వాటి విలువ రూ.2,05,025/గా అంచనా వేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.పట్టుబడిన గుట్కా ప్యాకెట్లను స్వాధీనంచేసుకొని పోలీస్ స్టేషన్‌కుతరలించి, మణికంఠ శెట్టిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గుట్కా ప్యాకెట్లను నిల్వఉంచినా, విక్రయించినా లేదా రవాణా చేసినా, వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

## ఫిట్నెస్ కోసం జిమ్ చేయడం ఎంతో మేలు

**పట్ల ప్రభాకర్ రెడ్డి, అభిమన్యు రెడ్డి**


జిమ్‌ను ప్రారంభిస్తున్న అభిమన్యురెడ్డి, పట్ల ప్రభాకర్‌రెడ్డి

**రాజాపూర్, జనవరి 2 ప్రభాతవార్త :** నేటి యువత ఫిట్నెస్ కోసం జిమ్ చేయడం ఎంతో మేలు అని, యువకులు శారీరకంగా దృఢంగా ఉండేందుకు జిమ్ దోహదపడుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, జడ్చర్ల యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి అన్నారు.రాజాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి స్ యువర్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరై నూతన జిమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత తమకు నచ్చిన రంగాల్లో ముందుండాలని తెలిపారు. యువకుల కోసం ప్రత్యేకంగా ఫిట్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్‌లో ఫిట్‌నెస్ అనేది చాలాఅవసరమన్నారు.దీనివల్ల శరీరీకంగానే కాక మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. అనంతరం ఫిట్‌నెస్ జిమ్ ఎర్పాటుచేసిన నిర్వాహకురాలు సాయిని అభిమన్యురెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**నవాబుపేట, జనవరి2 ప్రభాతవార్త:** బోరు మోటారు బంద్ చేయడానికి వెళ్లి అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన ఇప్పటూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై విక్రం తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామస్తుడు బెస్త యాదయ్య (57)గత 10 సంవత్సరాల నుండి గ్రామ శివారులోని సోలార్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాడు.రోజులాగే గురువారం రాత్రి 7గంటల సమయంలో సోలార్ ప్యానల్స్ బోరుబంద్ చేయడానికి వెళ్లి అనుకోకుండా విద్యుత్‌షాక్ తగిలి బెస్తయాదయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సోలార్‌లో పనిచేస్తున్న కూలీలు యాదయ్యను గమనించి యాదయ్య కుమారు డుహరికృష్ణకి ఫోన్ చేసితెలపగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తారలిస్తే కేసులు నమోదు చేస్తాం


స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 2 ప్రభాతవార్త:** ఎరువుల బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డుపైన నమోదు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారిగణేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాలను శుక్రవారం వ్యవసాయ విస్తరణాధికారి గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల బస్తాల వివరాలను స్టాక్ బోర్డులో ఉన్న స్టాకును సరిపోల్చేలా ఉండాలని గ్రామాలలోని రైతులకు ఎరువుల విషయంలో ఇటువంటి ఇబ్బందులు కలిగించకూడదని సరైన సమయంలో రైతులకు ఎరువులు అందే విధంగా చూసుకోవాలని దుకాణాల యజమానులు నిబంధనలు తప్పనిసరి పాటించాలన్నారు.

